
# నవభూమి
## జిల్లా అనుబంధం
17 నవంబర్,2024 ఆదివారం పేజీలు:11
www.epaper.navabhoomi.in

### సజావుగా గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు
# పకడ్బందీ చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- 87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు
- నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం, నవభూమి బ్యూరో, నవంబర్ 16:** జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలను సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ నేడు, రేపు నవంబర్ 17, 18న నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షా కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. చింతకాని మండలం రామకృష్ణాపురంలోని సెంట్ థెరిస్సా పాఠశాల, ఖమ్మం విన్ ఫీల్డ్ పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని దరిపెల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పెద్దతండా లోని ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లలో పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో-ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్ లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బంది ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని పక్కగా పరిశీలించి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థి కి కేటాయించిన గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ,బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లు స్టీఫెన్, పుల్లారావు, కిరణ్, గోపాల్, అధికారులు, పాల్గొన్నారు.

### పార్టీ విస్తరణకు కార్యకర్తలు
# సైనికుల్లా పనిచేయాలి

- గ్రామాల అభివృద్ధికి హామీకి కట్టుబడి పనిచేస్తున్నా
- ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు






**కొత్తగూడెం నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల, మైలారం ఏజెన్సీ గ్రామాల నుంచి 50 కుటుంబాలవారు శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువాకప్పిన అనంతరం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గట్టుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మారుమూల ఏజెన్సీ పల్లెలు సిపిఐ పక్షమేనని, అనాదిగా ఏజెన్సీ గిరిజన ప్రజలకు, గిరిజనేతర పేదలకు సిపిఐ అండగా నిలిచి వారి దైనందిన జీవితంలో భాగస్వామ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకున్నామని, ప్రజల్లో మమేకమై సేవలందించిన ఫలితంగానే ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ఎన్నికల సమయంలో వచ్చి వెళ్లే రాజకీయపార్టీల నాయకులను ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ పునరుద్ధరణ, చేర్పింపు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, నియోజకవర్గ పరిధిలో సకాలంలో పూర్తి చేసి జిల్లా కేంద్రానికి అందించాలని, సిపిఐ వందేళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీల్లో వసంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి నిర్విరామంగా శ్రమిస్తున్నానను, అనతికాలంలోనే సమస్యలు లేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు. కల్తీ అర్జున్, మేడ్ హనుమంతు, గులాం అజ్జు, గంగారావు సురేష్, బాండ కృష్ణ, బాడిశ రవి తదితరుల నేతృత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐలో చేరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, కుంజా రాంబాబు, జోగా రాంబాబు,కారం జనార్దన్, దేవరగట్ల రాంబాబు, దేరంగుల సత్యం, చక్రపాణి, శ్రీరాంరెడ్డి, కంటెం రాజశేఖర్, కోడి లింగయ్య, వంక శ్రీను పాల్గొన్నారు.

# చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో కాల్పుల మోత

ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టు మృతి?



5

# కిన్నెరసానిలో 'పుట్టి' విహారం



11



# తిప్పనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
## తండ్రీ కొడుకు దుర్మరణం

11

## శ్రీ వేంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 16:** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ప్రతి రోజూ నిర్వహిస్తున్నారు. శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ టెస్ట్ బోర్డు మెంబర్ వేమిరెడ్డి అంకిరెడ్డి–వెంకట్రావమ్మ దంపతులు,ఎన్టీఆర్ జిల్లా అల్లూరు గ్రామానికి చెందిన కోటేరునాగిరెడ్డి–రాధకుమారి దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి మాట్లాడుతూ దాతలు ఎవరైనా ఉంటే ప్రతి రోజూ వారి పేరు మీద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తా మని తెలిపారు. ప్రతి రోజూ అన్నం గోవిందం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం చేయటం వల్ల వెంకటేశ్వర స్వామిఆశీస్సు లు వారి కుటుంబాలపై వుంటాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో కొడాలి విజయలక్ష్మి,బొబ్బా కృష్ణ ప్రసాద్,ఇమిడి ఈశ్వర చంద్ర విద్యాసాగర్,ఎల్ వి నారాయణరెడ్డి,చింతా కిషోర్,వీరమాచనేని వెంకటకృష్ణ,కాకుమాను లీలాకృష్ణ,మాజీ ఈవో అల్లూరు విష్ణుమూర్తి,శ్రీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగల దోపిడి

**టేకులపల్లి నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలుపడి బంగారం, నగదు దొచుకెళ్లిన సంఘటన టేకులపల్లి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం, మండలంలోని తడికలపూడి గ్రామానికి చెందిన నారపోగు రామయ్య, కుటుంబ సభ్యులతో కొత్తగూడెంలో ఉంటున్న కూతురు దగ్గరికి ఇంటికి తాళం వేసి వెల్లాడు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగల కొట్టి, బీరువాలో ఉన్న సుమారు 18 గ్రాముల బంగారం, 40 వేల రూపాయలను దోచుకెళ్లారు. బాధితుడు నారపోగు రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పోగుల సురేష్ పేర్కొన్నారు.

## నేడు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

### జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి

**ఖమ్మం, నవభూమి బ్యూరో,నవంబర్ 16:** నవంబర్ 17న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషాపై బిసి కమీషన్ డెడికేషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావు, సెక్రటరీ బి. సైదులుల ఆధ్వర్యంలో బహిరంగ విచారణ నిర్వహించనున్నట్లు, ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతులపై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత, నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్ష్యాలను సంబంధిత విషయాలను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు కమీషన్ ముందు హాజరై తెలియజేయాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం ద్వారా భవిష్యత్తులో జరగబోయే ఘటనలు తెలిశాయి

- బ్రహ్మంగారి కాలజ్ఞానంగా ప్రాచుర్యం పొందాయి
- ఖమ్మం 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలనగర్ తిలక్







**ఖమ్మంనగరం, నవభూమి, నవంబర్16:** గోవిందమాంబ సమేత శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 52వ ఆరాధన మహోత్సవములు ఖమ్మంలో ఘనంగా జరుగుతున్నాయి. ఆరాధన మహోత్సవాల సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యర్రం బాలనగర్ తిలక్ పాల్గొని అన్న ప్రసాద వితరణను లాంఛనంగా ప్రారంభించారు. పటిష్టమైన కుటుంబ వ్యవస్థ, ప్రాచీన నాగరికత, సుదీర్ఘ చరిత్ర కలిగిన అనేక అంశాలను బ్రహ్మంగారు చెప్పినవి జరిగినట్లు భక్తుల విశ్వాసం అని ఆయన తెలిపారు. బ్రహ్మంగారు తెలుగు నాట జన్మించడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. బ్రహ్మంగారి కాలజ్ఞాన తాళ్లపత్ర గ్రంధాలు నేటికీ భద్రపరిచి ఉండటం విశేషమని తెలిపారు. గోవింద వాక్యాలుగా పేరుందిన 320 పద్యరూపంలో ఉన్నట్లు భక్తుల ద్వారా తెలుస్తోందని తెలిపారు. ఈ 52వ ఆరాధన మహోత్సవములో వేగలం శ్రీనివాసరావు, బాణాల లక్ష్మణ్, కొంకిమళ్ళ వేణు, గడ్డం శ్రీనివాసరావు, విజయగిరి సదానందచారి, జాన పాముల చలపతి రావు, వంగ లక్ష్మణ్, బూరెల లక్ష్మీనారాయణ, గొన్న బత్తుల వెంకటేశ్వరరావు, గౌరోజు వసంత బాబు, కొమ్మోజు శ్రీనివాసరావు, కుప్పిలి వెంకటాచారి, పెదగాడ అవినాష్, నామగిరి సంతోష్, కడియం నాగకృష్ణ, బంగారు వినయ్ కుమార్, బులియన్ మర్చంట్స్ సభ్యులు, స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని స్తంభాద్రి ఖమ్మం నగర్ స్వర్ణకార సంఘం ఖమ్మం అధ్యక్షులు కడలి పరబ్రహ్మం, ప్రధాన కార్యదర్శి చిట్టోజు చిదంబరాచారి, కోశాధికారి ఉప్పరాపల్లి దుర్గాప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**కొత్తగూడెం నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ శనివారం పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని,మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి త్రినాథ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'మీకోసం మేమున్నాం' సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**చర్ల నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన కొడిపె రాము – స్వాతి రోజువారీ కూలీలుదంపతుల కుమారుడైన ధనుష్ వయస్సు 4 సంవత్సరాలు, డెంగ్యూ వ్యాధి సోకి బ్రెయిన్ లో ఇన్ఫెక్షన్ రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి ఖర్చులు, ప్రతీరోజూ వాడాల్సిన మందులు విపరీతంగా ఉండడం రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిల్లో ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం సంస్థను ఆశ్రయించడం జరిగింది. ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి మీకోసం మేమున్నాం టీం తరఫున ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి పలువురు దాతల నుంచి సేకరించిన రూ.20 వేల ను శనివారం ఉదయం 11 గంటలకు కుర్సం బాబూరావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరో వచ్చి సహాయం అందిస్తారనిచూడకుండా మనమే తలా ఓ చేయి వేస్తే ఎంతటి కష్టాన్నైనా అవలీలగా అధిగమించ వచ్చని అందులో భాగంగానే ఈ ఫండ్ రైజింగ్ కాన్సెప్ట్ ను తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు, దొడ్డ ప్రభుదాస్, నగేష్ శెట్టి, కవ్వాల రాము, కోల్లపూడి సందీప్, శ్యామల అశోక్, పంజా రాజు, కట్టా అమ్మాజి తదితరులు పాల్గొన్నారు.

## చర్ల సీనియర్స్ ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా పత్రికా దినోత్సవం





**చర్ల నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. చర్ల సీనియర్ ప్రెస్ క్లబ్ అద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దొడ్డా ప్రభుదాస్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పిటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్లడంలో పత్రికలు ముందుంటాయన్నారు. పత్రి ఒక్కరూ పత్రికల విలువలను పెంపొందించేలా మెలగాలన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాలు హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వం ఇంకా పెంచి ఇవ్వాలని జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో సుతార్ రుషికుమార్, బొబ్బిలిపాటి రవికిరణ్, బలుసుపాటి వినోద్ కుమార్, రాజేష్, మచ్చా రాజా పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 16 :** తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు,అమ్మవార్లు శని వారం ముత్యాల కవచ అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రధాన అర్చకులుఉప్పలశ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారు జామున నుండి సుప్రభాత సేవతోపూజలుప్రారంభించి పంచామృతాలతో సర్వంగాభిషేకం, సహస్ర నామార్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు.కార్తీక మాసం శనివారం కావడంతో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. శివాలయంలో కార్తీకమాస పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు శివా లయం ఎదుట దీపాలను వెలిగించారు. మహిళలు పొంగళ్ళుచేసి స్వామి వారికి నివేదనచేసి తమ మొక్కులుచెల్లించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో సుభద్ర కళ్యాణం హరికథా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దర్శించు కున్న భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించారు. స్వామి వారిని,అలివేలు మంగా,పద్మావతి అమ్మ వార్లను పల్లకిసేవతో నిత్య కళ్యాణం వేదిక వద్దకు భక్తుల గోవింద నామస్మర ణల మధ్య తీసుకుని వచ్చి అర్చకులు కురవి సుబ్రమణ్య శాస్త్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలనుఅందించారు.ఈ కార్య క్రమంలోధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,ఈవో జగన్మోహన రావు, సూపర్నెంట్ కె విజయ కుమారి,వేద పండితులు విజయ కృష్ణ, అర్చకులు మురళీమోహన శర్మ,రాజీవ్ శర్మ, సుదర్శన శాస్త్రి,వెంకటరమణ,రఘు రామకృష్ణ శాస్త్రి,చక్రధర్, రామకృష్ణ శాస్త్రి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట యోధురాలు రాధమ్మ మృతి

### ■ ఆమె ఎర్ర జెండా కోరిక తీర్చిన పువ్వాడ

**కామేపల్లి, నవభూమి,నవంబర్ 16 :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకురాలు, తెలంగాణ సాయుధ యోధురాలు పాటిబండ్ల రాధమ్మ (96) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఆమె భారత మహిళా సమాఖ్య వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. ఆమె సోదరుడు బోదేపూడి రామకోటేశ్వరరావు ఖమ్మల జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర నిర్వహించారు. ఆమె వివాహం కాంగ్రెస్ పార్టీకి చెందిన పాటిబండ్ల రామలింగయ్యతో జరిగిన ఆమె మాత్రం తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారు. పాటిబండ్ల రాధమ్మ తన పార్థివ దేహంపై ఎర్రజెండాను ఉండాలని అదే తన చివరి కోరిక అని పలు సందర్భాలలో పేర్కొన్నారు. 26 ఏళ్ల క్రితం ఆమె స్వల్ప అనారోగ్యానికి గురై కోలుకున్న తర్వాత ఆమె ఒక ఎర్రజెండాను తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి తన విలువైన వస్తువులతో పాటు జెండాను కూడా భద్రంగా దాచుకున్నారు. తన ప్రాణం పోయిన తర్వాత ఈ ఎర్రజెండాను తన పార్థివ దేహంపై ఉంచాలని అది కూడా సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు చేతుల మీదుగా జరగాలని ఆమె తమ కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులను, పువ్వాడను కోరింది. ఎవరు ఎక్కడ ఉన్న పువ్వాడ నాగేశ్వరరావు వచ్చి తన పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పిన తర్వాతే తన అంతిమ సంస్కారాలు నిర్వహించాలని కోరడంతో పాటు ఈ విషయాన్ని



పువ్వాడకు కూడా తెలియజేసింది. ఆమె తుదిశ్వాస విడిచారన్న విషయం తెలియగానే పువ్వాడ నాగేశ్వరరావు పండితాపురం వెళ్లి ఆమె పార్టీన దేహంపై ఎర్రజెండాను ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ రాధమ్మ మృతికో విప్లవోద్యమం ఒక అంకితభావం కలిగిన, నిబద్ధత కలిగిన చైతన్యవంతురాలిని కోల్పోయిందన్నారు. ఇటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని రాధమ్మ అరుదైన వ్యక్తిత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సిపిఐ మండల నాయకులు ఎస్ కె సలీం, శతకోటి సత్యనారాయణ, బిలుకూరు ప్రభాకర్రావు, జగ్గయ్య, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# హామీలన్నీ వెంటనే అమలు చేయాలి

### ■ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్

**కొత్తగూడెం నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు డిసెంబర్ 9 లోపు పెంచకంటే , ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్సి కేస్ ) బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ హెచ్చరించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో జరిగిన మీటింగ్ లలో భూక్యా రమేష్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని చెప్పి సంవత్సర కాలం పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం కూడా కార్మికుల శ్రమను గౌరవించకుండా, వేతనాలు పెంచకుండా, ఈఎస్ఐ అమలు చేయకుండా, ఏడవ తేదీలోపు జీతాలు ఇవ్వకుండా, కార్మికుల కడుపులు కొడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు పనిచేస్తున్న పని స్వభావాన్ని బట్టి నైపుణ్యం కలిగిన పనులు ఎలక్ట్రిషన్, సివిల్, వర్క్ లో బెల్ట్ క్లీనింగ్, డ్రైవింగ్ వంటి అనేక పనులు నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ వేతనాలు అన్ స్కల్డ్ ఇస్తున్నారని వారందరికీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా సింగరేణి యాజమాన్యానికి అభివృద్ధికి పాటుపడుతున్న తమ నైపుణ్యంతోనే పనిచేస్తున్న కార్మికులకి హైస్కిల్డ్ వేతనాలు చెల్లించకుండా స్కిల్ వేతనాలతోని సరిపుచ్చుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. అధికారంలో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకి అనేక హామీలు ఇచ్చిందని ఈఎస్ఐ అమలు చేస్తామని సింగరేణి హాస్పిటల్ లో కుటుంబ సభ్యులందరికీ వైద్యం అందిస్తామని, ఏడవ తారీఖు లోపే వేతనాలు చెల్లిస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని తదితర హామీలు ఇచ్చిన



ప్రభుత్వం సంవత్సర కాలం గడుస్తున్న ఒక్క సమస్య కూడా పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని భూక్యా రమేష్ అన్నారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని దశల వారీగా ఆందోళన నిరంతరం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన నవంబర్ 9న జరిగిన హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా అనంతరం డైరెక్టర్ పా తో చర్చలు జరిపామని ఈ చర్చల సారాంశాన్ని సమస్యల పరిష్కారం కోసం తక్షణమే హామీలు పరిష్కారం చేస్తామని డైరెక్టర్ పా జి వెంకటేశ్వర రెడ్డి హామీ ఇచ్చారు. డైరెక్టర్ తోపాటు జీఎం పర్సనల్ శ్రీమతి కవితా నాయుడు మరియు వెల్ఫేర్ సెక్షన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొని సిఐటియు నాయకత్వం విన్నవించిన సమస్యల ను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే హామీలు అమలు చేయాలని భూక్య రమేష్ సింగరేణి ఉన్నతాధికారులకు కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు శ్యాం కుమార్, నందిపాటి రమేష్, గుగులోత్ సత్రం, ప్రభాకర్, భాస్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు

# కొత్వాలను ఆహ్వానించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె



**పాల్వంచ నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 18 తేదీ నుండి 20 తేదీ వరకు అన్నపురెడ్డిపల్లి లోని తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించే 2024 - 25 జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక్ ప్రదర్శనకు అశ్వారావు పేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ను హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. శనివారం పాత పాల్వంచ లోని అయన స్వగృహనికి ఎం.ఎల్.ఏ జారె వచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్బంగా కొత్వాల ఎమ్మెల్యే ను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 23న సర్దార్ పటేల్ స్టేడియంలో దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహణ

## జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి

**ఖమ్మం నగరం, నవభూమి, నవంబర్ 16:** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు నవంబర్ 23న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పాల్గొనాలని జిల్లా సంక్షేమ అధికారి కే రాంగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంధులకు పరుగు పందెం, షాట్ పుట్, చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బధిరులకు పరుగు పందెం, షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 10 నుంచి 17 సంవత్సరాలలోపు వయస్సు గల వారికి జూనియర్ కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాల వయస్సు గల వారికి సీనియర్ క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు నవంబర్ 23న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంకు సదరం సర్టిఫికేట్ తో సహ చేరుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి జిఎంకు సమస్యల వినతిపత్రం అందించిన గుర్తింపు సంఘం నేతలు



**కొత్తగూడెం నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ఆస్పత్రి, కార్మికవాడలకు సంబంధించిన పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రతినిధి బృందం శనివారం ఏరియా జనరల్ మేనేజర్ సేలం రాజుకు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగ వెంకట్, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు, కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మెమొరాండం రూపంలో జిఎంకు అందించామని తెలిపారు. ప్రధానంగా రుద్రంపూర్ సింగరేణి ఆస్పత్రిలో వారానికి కనీసం మూడు రోజులు మహిళా నర్సుకు విధులు కేటాయించాలని, రెండో షిఫ్టు, మూడు షిఫ్టులో వైద్యులను, వార్డుబాయిని నియమించి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరామన్నారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండులో, అదేవిధంగా రామవరం సాధన గ్రౌండులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతోపాటు రామవరం కమ్యూనిటీ హాల్లో ఏసీ సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. రామవరం చమన్లో పిల్లలకు ఆటవస్తువులు సమకూర్చాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ కోరామని, తమ విజ్ఞప్తులపై జీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో యూనియన్ నాయకులు జె గట్టయ్య, హుమాయూన్, మల్లయ్య, సౌజన్య, కమల్ తదితరులు వున్నారు.

# 24న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహణ

## జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ

## విద్యార్థులు హాల్ టికెట్లను వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలి

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 16:** 2024-25 విద్యా సంవత్సరానికి గాను జరుగనున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష నవంబర్ 24న ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ పరీక్ష హాల్ టికెట్ లను వెబ్సైట్ https://bse.telangana.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గత పది సంవత్సరాలు

# ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధి చెందినట్లు కాదు
- గొల్లపల్లి నరేష్ కుమార్ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అశ్వాపురం నవంబర్ 16 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి గొల్లపల్లి నరేష్ కుమార్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆనాడు తెలంగాణ కోసం దళితులకు మూడు ఎకరాలు అని చెప్పి ఎన్ని సంవత్సరాలు అయిందో ఒక్కసారి ఆ పార్టీ నాయకులు గుర్తుతెచ్చుకోవాలని, ఎన్నికల కోడ్ రేపు వస్తుందనంగా ఎన్ని పనులకు శిలాఫలకాలు చేయించి వదిలేశారు, దళితబంధు పేరుతో జనాలని తప్పుదోవ పట్టించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా.. కులాల పేరుతో భవనాలు కట్టిస్తామని చెప్పి తిరిగింది మీరు కాదా, నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలకు డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు ఒకసారి ఆ పార్టీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, అభివృద్ధి ప్రజలకు జరిగిందో .ఆ పార్టీ నాయకులకు జరిగిందో ప్రజలకే తెలుసని అందుకనే జరిగిన ఎన్నికలలో ప్రజలు 35 వేల మెజారిటీతో మిమ్మల్ని ఇంటికి పంపించారని అభివృద్ధి అంటే నాయకులు అభివృద్ధి చెందడం కాదని పోడు భూములకు మీరు చేసింది ఏంటి..? ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎసెంట్ భూములకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే రహదారులు, వసరులు పాఠశాలలు అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీనే, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత ఆ విధంగా అభివృద్ధి పథంలో నడుస్తున్నది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హయాంలోనే అని తెలుసుకోండి, ఈ పార్టీలో పుట్టి పెరిగి కన్నతల్లి లాంటి పార్టీని తల్లి పాలు తాగి రొమ్ముల మీద తన్నినట్టు మీరు గెలిచిన పార్టీ ఏంటి ? మీరు వెళ్లిన పార్టీ ఏది..? పార్టీ ఫిరాయింపు లో మీరు పోవాలనుకున్న పార్టీ ఏంటి... అని ప్రజలందరికీ తెలుసు మీరు బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయింది నిజం కాదా.. పార్టీ ఫిరాయింపులో పట్టుబడి ఫామ్ హౌస్ లో ఉన్నది నిజం కాదా ఎవరు ఏంటో అనేది నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ చూస్తున్నారు రేపు జరగబోయే ఎన్నికల్లో మొన్న బుద్ధి చెప్పిన విధంగానే ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు

# 11 నెలలు కావస్తున్న అమలు కానీ 6 గ్యారెంటీలు

- దొంగ హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- మండల బిఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్



**అశ్వాపురం నవంబర్ 16 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకొని మాట్లాడాలని, అమలు గాని 6 గ్యారంటీలు 420 పథకాలను ప్రజలకు చెప్పి అధికారం చేపట్టి 11 నెలలు అవుతుందని, కానీ ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. ముందు ప్రజలకు ఇచ్చిన కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, వృద్ధులకు 4000 వేలు పెన్షన్, మహిళలకు 2500 వేలు రూపాయల ఆర్థిక సహాయం, రైతులకు ఇస్తామన్నా 15000 వేలు రూపాయల రైతుబంధు రైతు కూలీలకు ఇస్తామన్న 12,000 వేలు రూపాయల సహాయం ఇందిరమ్మ ఇండ్లు గురించి ఊసే లేకుండా పోయింది. గొందిగూడెం ఇసుక వాగు బ్రిడ్జి,తుమ్మలచెరువు రాళ్లవాగు బ్రిడ్జి, అశ్వాపురం మెయిన్ సెంటర్ లైటింగ్ అభివృద్ధి, మొండికుంట సైడ్ డ్రైనేజ్, అదేవిధంగా మండలంలో అనేక బిటి రహదారులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేగా కాంతారావు హయాంలో శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. పనులు ప్రారంభించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ నిబంధనలు ప్రకారం పనులను ఆపివేయడం జరిగింది, దొంగ హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన పది రోజుల్లోనే అభివృద్ధి పనులకు కేటాయించిన డబ్బులని అభివృద్ధి పనులను రద్దు చేయడం జరిగిందని అన్నారు. నిజంగా మీ శాసనసభ్యులు అభివృద్ధి పనులు చేసి వర్షాకాలం వచ్చేలోపు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జిలను బీటీ రహదారులను ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంకా ప్రజాదారణ అంటారా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఓడించి తప్పు చేశామని, అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కూడా పనిచేసే నాయకుడిని వదులుకొని పబ్బం గడిపే నాయకుని ఎన్నుకున్నామని నెత్తి నోరి కొట్టుకుంటున్నారు. ప్రధాన ప్రతిపక్ష బాధ్యతతో మీరు ఇచ్చిన హామీలను ప్రతిరోజు గుర్తు చేస్తూ విమర్శలు కురిపిస్తామని తెలియజేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని మండల పార్టీ తరుపున తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడి అమరేందర్, మండల బి ఆర్ యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జలే రామకృష్ణారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, కందుల కృష్ణార్జునరావ్, సూదిరెడ్డి గోపిరెడ్డి, నక్కనబోయెనా పాపారావు, మేడవరపు సుధీర్, చుంచు రామ్మూర్తి, గద్దల రామకృష్ణ, సురేందర్ రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు

# రైతులు సమగ్ర సస్య రక్షణలు పాటించాలి



**గార్ల, నవభూమి, నవంబర్ 16:** రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యలతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంట లను సాగు చేయాలని, దీంతో పంట దిగుబడి పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయ నిర్మల రైతులకు సూచించారు. గార్ల మండలం పరిధిలోని చిన్న బంజర, పుల్లూరు శివారు లో రైతులు సాగు చేస్తున్న మిర్చి తోటలను శని వారం సందర్శించి పరిశీలించి సాగు దారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం తోటలకు సోకుతున్న కొమ్మకుళ్లు, తదితర తెగుళ్లు సోకి మిర్చి పంటకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని వీటి నివారణకు వ్యవసాయ అధికారులు సూచించే సలహాలు సూచనలు పాటించాలన్నారు. తెగుళ్ళ నివారించడానికి యూరియా వాడకుండా తెలుపు, నీలి, పసుపు రంగు అట్టాలను మిర్చి తోటల్లో అమర్చాలని సూచించారు. సంహారక మందులు కలుపు నివారణ మందులు పిచికారి చేసే సమయంలో రైతులు చేతులకు గ్లౌజులు, ముక్కుకు మాస్క్ ధరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల వ్యవసాయశాఖాధికారి కె. రామారావు, ఏఈఓ పూజిత, పాల్గొన్నారు.

## తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణి





**పాల్వంచ నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని యానాంబైలు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 12 మంది విద్యార్థినులకు తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను అందచేశారు. తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాసభారతీయలు, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, నీలిమా దంపతుల సౌజన్యం తో ఈ సైకిళ్ల ను తాళ్లూరి పంచాక్షరయ్య విద్యార్థినులకు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి పాఠశాల కు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థిను లకు సైకిళ్ల ను అందచేయటం జరిగిందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ డైరెక్టర్, మాజీ ఎంపిటిసి వల్లూరు పల్లి వంశీ కృష్ణ, విజయ, రేణుక, తమ్మారెడ్డి సుజాత, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు లతో పాటు పాఠశాల సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**టేకులపల్లి నవంబర్ 16 నవభూమి ప్రతినిధి :** మండల పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు కోరం కనకయ్య లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ నాగ భవాని, ఎంపిడీఓ రవీందర్ రావు, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, పార్టీ నాయకులు కోరం సురేందర్ ఈది గణేష్, మోకాళ్ళ పోషాలు, భూక్య సర్దార్, బానోత్ రవి, ఇస్లావత్ రెడ్యా నాయక్, సామినేని సాయి, రేఖ శివాజీ, అజ్మీరా శివ, బొడ్డు అశోక్, మధు రెడ్డి, శంకర్ నాయక్, శ్రీనివాస్, సుదీప్, హనుమంతు, రవీందర్ పాల్గొన్నారు

## ఆటో, టాక్సీ డ్రైవర్లకు బిఎన్ఎస్, మోటారు వాహనాల చట్టాలపై అవగాహన కల్పించిన షాద్ నగర్ ఎసిపి ఎన్ సిహెచ్ రంగస్వామి

**షాద్నగర్ నవభూమి ప్రతినిధి :** కొత్త చట్టాల ప్రకారం లైసెన్సు లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా, మద్యం త్రాగి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన డ్రైవర్ తో పాటుగా వాహన యజమానికి పదేళ్ళ జైలు శిక్ష ఉంటుందనీ షాద్ నగర్ షాద్ నగర్ ఎసిపి ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపారు. శనివారం పట్టణంలోని బుగ్గరెడ్డి పంక్షన్ హాల్ ఆవరణలో ఎసిపి రంగస్వామి అధ్వర్యంలో పట్టణం లోని ప్రైవేటు టాక్సి, ఆటో డ్రైవర్లకు కొత్తగా వచ్చిన బిఎన్ ఎస్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై సూచనలు సలహాలు తెలియజేశారు.

# ట్రంప్ గెలుపు ఫాసిస్టు శక్తుల గెలుపు

- లగచర్ల తదితర గ్రామాలపై దాడులు ఆపాలి
- ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలి
- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్




**ఖమ్మం, నవభూమి బ్యూరో నవంబర్ 16:** రాష్ట్ర ప్రభుత్వం తాను ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా తాత్సారం చేయడం సరికాదని, వెంటనే యిచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ (ఎం-ఎల్) మాస్లైన్ ( ప్రజాపంథా) డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఖమ్మంలో నవంబర్ 14,15,16 తేదీలలో జరిగింది. ఈ సమావేశంలో పలు రాజకీయ అంశాలను పలు సమస్యలను చర్చించింది. భవిష్యత్తు కార్యక్రమాలను తీసుకున్నది. వికారాబాద్ జిల్లా లగచర్ల తదితర గ్రామాలపై పోలీసుల దాడులు ఆపాలి. అక్రమ అరెస్టులు ఆపాలి. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. రైతులు తమ భూముల రక్షణ కోసం చేసిన పోరాటాన్ని సీపీఐ (ఎం-ఎల్) మాస్లైన్ బలపరుస్తున్నది. భూములు కోల్పోతున్న రైతుల అభీష్టం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. బలవంతంగా భూములు తీసుకోవద్దు. ఫార్మ కంపెనీల ప్రయోజనాలకు అనుకుణంగా నిర్ణయం తీసుకోవడం అన్యాయం. సీపీఐ (ఎం-ఎల్) మాస్లైన్ రాష్ట్ర ప్రతినిధి బృందం లగచర్ల సందర్శిస్తుంది. రైతులకు మద్దతు యిస్తుంది. పత్తి రైతుల పంటను తేమతో సంబంధం లేకుండా సీసీఐ అన్ని సెంటర్లు కొనుగోలు చేయాలి. సీసీఐ నత్తనడకను కొనగోలు చేయడం, ఖరీదు దార్లతో కుమ్మక్కయి రైతుల పంటలను నిరాకరిస్తున్నారు. కానీ వ్యాపారస్థుల పంటలను పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నారు. బయట మార్కెటులో ధరలు తగ్గించి కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల పంటను కొనుగోలు చేయాలి. అలానే దాన్యం కొనుగోళ్లు కూడా వెంటనే చేయాలి. అన్ని రకాల దాన్యానికి ప్రభుత్వం బోనస్ యివ్వాలి. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం యిచ్చి, బస్సులను 3000 వేలు తగ్గించారు. దీనితో ప్రయాణికులు అరిగోస పడుతున్నారు. స్టాప్లో ఆగక, లోపల జాగలేక ఎన్నో యిబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికులకు సరిపడా బస్సులనపు వేయాలని, స్త్రీలకు ఉచితం యిచ్చి, వారిని అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదు.దీనిపై డిసెంబర్ 4వ తేదీనప డిపోలముందు, హైదరాబాద్లో బస్భవన్ ముందు ధర్నాలు చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. పాలస్తీనాపైన అమెరికా అందతో ఇజ్రాయిల్ చేస్తున్న మరణహోమాన్ని ఆపాలని పార్టీ ఖండించింది. జాతి నిర్మూలన యుద్ధం, ఇది ఏకపక్ష యుద్ధం దీనిని ఆపాలని పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజకీయ రిపోర్టు యిస్తూ అమెరికాలో ట్రంప్ గెలుపు ఫాసిస్టు శక్తుల గెలుపుగా అభివర్ణించారు. గ్రేట్ అమెరికా పేరుతో, అమెరికా సేవ్ పేరుతో నినాదాలు ఇస్తున్న ట్రంప్ అమెరికా ప్రయోజనాల కోసం ఆర్థిక వర్ధమానప దేశాల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నారు. యిప్పటికే ప్రపంచం ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో వున్నది. అమెరికా సంక్షోంభంలో వున్నదని, దాని నుంచి బయట పడటానికి వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ యుద్ధాలను సృష్టిస్తున్నదని అన్నారు. తను ఆయుధాలను పెద్ద ఎత్తున అమ్ముకుంటున్నదని అన్నారు. పశ్చిమాసియా ఇజ్రాయెలకు అన్ని రకాల అండదదలిచ్చి అమెరికా, నాటో కూటమి దురాక్రమణ శక్తిగా మార్చారని ఆరోపించారు. అంతర్జాతీయ న్యాయస్థానాలు, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను ఇజ్రాయెల్ ఖతారు చేయడం లేదని అన్నారు. ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధానికి వారు కూడా కారణమాని వివరించారు.దేశంలో మోదీ ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొట్టడమే ఒక విధానంగా పెట్టుకుందని, విద్వేష ఉన్మాద విధానలను అనుసరిస్తుందని అన్నారు. మహారాష్ట్ర, హార్యాణ, జార?ండ్ ఉపఎన్నికలలో తన స్థాయిని విడిచి ప్రసంగిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసీ ప్రజల నిర్మూలనకు పూనుకుంటుందని విమర్శించారు. వేలదిమంది సైన్యాన్ని దింపి, కేంద్ర ప్రభుత్వం యుద్ధం చేస్తుందని విమర్శించారు. బూటకపు ఎన్ కౌంటర్లు పెద్ద ఎత్తున చేస్తుందన్నారు.రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయగపోగా, హైడా పేరుతో, ఫార్మకంపెనీ కోసం భూసేకరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నరని అన్నారు. రాష్టులోని ప్రజల సమస్యలను దృష్టి మళ్ళీంచడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ క్రీడ సడుపుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్-బీఆర్ఎస్ల మధ్య మటాల యద్ధం ప్రజల కోసం కాదని, వారి అధికార ప్రయోజనాల కోసం చేస్తుందని అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో కె.జి. రామచందర్, కె. రమ, కెచ్చెల రంగయ్య, గోళేనపల్లి వెంకటేశ్వరరావు, చిన్నచంద్రన్న, గుమ్మడి నర్సయ్య, వి. కృష్ణ వి. ప్రభాకర్, సదానందం, కె. సూర్యం, ఎం. కృష్ణ,అరుణ,కృష్ణారెడ్డి, గుర్రం అచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్గఢ్ దండకారణ్యంలో కాల్పుల మోత

- అబూజ్మాడ్లో భద్రతా బలగాల ఆపరేషన్
- ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టు మృతి?
- ఇంకా కొనసాగుతున్న ఎన్కౌంటర్
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఇద్దరు జవాన్లకు గాయాలు

**చర్ల నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల తెలంగాణ. సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లోని నారాయణపూర్, కంకేర్ జిల్లాల్లోని అబుజ్మడ్ ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య భీకర ఎన్కౌంటర్ జరుగుతోంది. శనివారం ఉదయం నుంచి ఈ ఎన్కౌంటర్ కొనసాగుతోంది. మహారాష్ట్రకు చెందిన సి-60 కమాండోలతో కలిసి కంకేర్-నారాయణపూర్ జిల్లా పోలీసులు నిర్వహించిన అతిపెద్ద ఆపరేషన్గా ఇది తెలుస్తోంది. ఎన్కౌంటర్లో పలువురు మావోయిస్టు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. పోలీసులు ఇప్పటివరకు ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం రెండు వైపుల నుండి అడపాదడపా కాల్పులు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇద్దరు సైనికులు గాయపడినట్లు కూడాసమాచారం.



ఈఎన్కౌంటర్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు అభయ్ను చుట్టుముట్టేందుకు మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్కు చెందిన భద్రతా దళాల ఉమ్మడి పార్టీ ఈ ఆపరేషన్ను ప్రారంభించింది. అభయ్ సమీపంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమైనట్లు భద్రతా బలగాలకు సమాచారం అందింది. ఎన్కౌంటర్ను కాంకేర్ ఎస్పీ ఐకె ఎలిసెలా ధృవీకరించారు. గాయపడిన సైనికులను అటవీ ప్రాంతం నుంచి రక్షించేందుకు వీ%×%17 హెలికాప్టర్ను పంపారు. గాయపడిన సైనికులను వీ17 హెలికాప్టర్ను అడవిలోనే ల్యాండ్ చేసి రాయ్పూర్కు పంపనున్నట్లు సమాచారం. ఇంకా పోలీస్ భలగాల కుమ్మింగ్ కొనసాగుతుంది.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు







**టేకులపల్లి నవంబర్ 16 నవభూమి ప్రతినిథి:** టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా మూలమలుపు వద్ద శనివారం ఎదురుగా వస్తున్న సింగరేణి వాహనాన్ని అతివేగంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ కు చెందిన రోహిత్, కిరణ్, కీర్తి, ప్రవళిక, దీప్తి కలిసి హైద్రాబాద్ నుంచి భద్రాచలం వెళ్తున్నారు. ఈ సంఘటనలో డ్రైవర్ రోహిత్ పరిస్థితి విషమంగా ఉంది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను 108 అంబులెన్స్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంకటియ తండా మూలమలుపులో జరిగిన యాక్సిడెంట్ పరిశీలించారు.

# మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో నక్సల్స్ కుట్రను భగ్నం చేసిన భద్రత బలగాలు



**చర్ల నవంబర్ 16 నవభూమి ప్రతినిథి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల తెలంగాణ ఛత్తీస్గడ్ మహారాష్ట్ర ఏజెన్సీ అడవుల్లో గట్టి నిగా ఏర్పాటు చేసిన భద్రత బలగాలు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విద్వంసకర కార్యకలాపాలకు పాల్పడేందుకు మావోయిస్టులు పన్నిన కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకొని భామ్రగడ్ తాడుగావ్ లను కలిపే పెరల్ కోట నది తీర ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబు ను గుర్తించిన భద్రతా సిబ్బంది బీడీఎస్ బృందాలకు సమాచారం అందించారు. గడ్చిరోలి నుంచి బీడీఎస్ బృందాన్ని హెలికాప్టర్ ద్వారా సంఘటనా స్థలానికి పంపిన అధికారులు రెండు చోట్ల పెట్టిన ఐఈడి బాంబులను నిర్వీర్యం చేయడంతో తప్పిన పెద్ద ముప్పు ఆ ప్రాంతంలో కొనసాగుతున్న గాలింపు చర్యలు.



# ఈ పేద చర్మకారుని పాదరక్షలు వాడితే నొప్పులు మటు మాయం

- మడమ,మోకాళ్ళు,ఆనెలు,షుగర్ వ్యాధి గ్రస్తుల కాళ్ల నొప్పులకు
- పోలియో,కాళ్ళు హెచ్చుతగ్గులు గల వారికి అనుగుణంగా
- ఎంసిఆర్,ఎంసిపి చెప్పులు,కేలిఫర్,కృత్రిమ పాదాలు తయారిలో సిద్ధహస్తుడు
- కార్పొరేట్ కంపెనీల చెప్పులకు ధీటుగా హస్తకృత్యం
- యస్సీ అభివృద్ధి శాఖ,తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధి సంస్థ నుంచి ఆర్థిక చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తానంటున్న
- చర్మకారుడు శావల రామకృష్ణపై ప్రత్యేక కథనం

















**మోదుగు ఆదమ్ /నవభూమి /జూలురుపాడు** ఆది మానవుని కాలంలో విజ్ఞానం అభివృద్ధి చెందని రోజులలో రాతితో నిప్పు పుట్టించి రాతి పనిముట్లు తో జంతువులను వేటాడి భుజించే రోజులలో దేహ రక్షణ కోసం జంతువుల చర్మం తో వస్త్రాలను,పాద రక్షలు తయారు చేయడం నేర్చుకున్నాడు

ఆదిమానవుడు.ఆనాటి నుంచి ఈనాటి వరకు పాదరక్షల తయారీలో అనేక అద్భుతాలు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ కోసం వినూత్నంగా చేస్తున్నారు చర్మకారులు. రాముని పాద స్పర్శతో రాయి అహల్య గా మారినట్లు, చేయి తిరిగిన శిల్పకారుని చేతిలో బండరాయి సుందర శిల్పంగా రూపుదిద్దుకున్నట్లు ఈ చర్మకారుని చేతిలో తోలు అందమైన ఆకృతి తో తయారై సుమనోహరంగా పాదాలను తాకుతూ రక్షణ తో పాటు ఆరోగ్యాన్ని సైతం అందిస్తున్నాయి. ఆ కోవలోనే ఈ చర్మ కారుడు తయారు చేసిన చెప్పులు మడమ,

మోకాళ్ళు,ఆనెలు,షుగర్,పోలియో వ్యాధి గ్రస్తులకు కాళ్ల నొప్పులకు స్వస్తి పలికి ఆరోగ్యాన్నిస్తున్నాయి. ఆ చర్మకారుడే పాల్వంచ పట్టణం గాంధీ నగర్ చెందిన శావల రామకృష్ణ. ఆయన సృజనాత్మతకు పెద్ద పీఠ వేస్తారు. ప్రతిదీ క్రొత్తగా తయారు చేయటానికి ఇష్ట పడతారు. ఆ ఆసక్తితో ఆయన గత నలభై సంవత్సరాలుగా చెప్పులు,షూస్ తయారిలో జీవనం సాగిస్తున్నారు.గతంలో కే టీ పి యస్ చెందిన కార్మికుల,అధికారుల షూస్ రిపేర్ చేసే సందర్భంలో వాటిపై ఆసక్తి పెంచుకొని షూస్ తయారి నేర్చుకున్నారు.రొటీన్ పాద రక్షల కు భిన్నంగా చెప్పులు తయారు చేయడానికి సంకల్పించాడు.షుగర్ వ్యాది గ్రస్తులు అరికాళ్ళ నొప్పులు,స్పర్శ లేకపోవుట వలన గాయాలు తది తర సమస్యలకు ప్రత్యేకమైన చెప్పులు మార్కెట్ లో లభ్యమవుతున్నాయి.వాటి కంటే నాణ్యమైన పాద రక్షలు చేతి తో తయారు చేస్తున్నారు. వాటి తయారీలో చెన్నైలో ప్రత్యేక శిక్షణ పొంది గత దశాబ్దకాలంగా షుగర్ వ్యాధి గ్రస్తులకు,మడమ,

మోకాళ్ళు,అరికాళ్ళు,ఆనేలు నొప్పులు గల వారికి మైక్రో సెల్యులార్ రబ్బర్(ఎం సి ఆర్ ),మైక్రో సెల్యులార్ పాలిమర్(ఎం సి పి )చెప్పుల తయారి లో సిద్ధహస్తుడిగా పేరు గడించారు.పోలియో తో నడవ లేని వారికి మెటల్,లెదర్ తో మెకానికల్ కెలిఫర్స్ తయారు చేస్తున్నారు.పాదాల పొడవు హెచ్చు తగ్గులు ఉన్నవారికి,పాదాలు లేకుండా మోకాళ్ల కిందకు వున్న వారికి సైతం ప్రత్యేక పాదరక్షలు తయారు చేస్తూ నడవ లేని వారికి ఊతమిస్తున్నారు.గతంలో సింగరేణి గనిలో పనిచేస్తున్న ఒక కార్మికునికి బొగ్గు పెళ్ల పడి పాదం తెగింది.రామకృష్ణ తన సృజన తో కృత్రిమ పాదంతయారు చేసి అభినందనలు పొందారు.

మణుగూరు కు చెందిన వ్యక్తికి పోలియో వలన ఒక పాదం పొడవుగా ఒక పాదం కురచగా వుండి వంగి,వంగి నడవడం వలన నలుగురి లో తిరగటానికి మానసికంగా కృంగి పోయాడు.జైపూర్ కృత్రిమ పాదాలు తయారు చేసే సంస్థ సైతం అతనికి సరియైన పద్ధతిలో అందించలేక పోయింది.రోటరి క్లబ్ లో టెక్నీషియన్ ద్వారా రామ కృష్ణ ను సంప్రదించాడు.ఆయన వినూత్నంగా ఆలోచించి పాలి ప్రోపెలిన్,పి వి సీ మెటీరియల్ తో అద్భుతమైన రీతిలో కృత్రిమ పాదం తయారు చేశాడు.దానితో ఆ వికలాంగుని సంతోషానికి హద్దే లేదు.సెంటర్ ఫర్ లెదర్ రీసెర్చ్ సంస్థ చెన్నై లో పనిచేస్తున్న లెదర్ సైంటిస్ట్ నంది జోసెఫ్ 1999 లో ఖమ్మం కు వచ్చినపుడు ఈయన పనితనాన్ని మెచ్చుకున్నారు. నంది జోసెఫ్ ఆనాటి యస్సీ కార్పొరేషన్ ఈ డి సహకారంతో జాతీయ స్థాయి లో డిల్లీ లో జరిగిన లెదర్ ఎగ్జిబిషన్ లో రామకృష్ణ సొంతంగా రూపకల్పన చేసిన పాద రక్షలు ఎన్నిక కావడం ఆయన సృజన కు మచ్చుతునక.

గతంలో ఒక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు లెదర్ గూడ్స్ తయారీలో శిక్షణ అందించారు.ఇంత చేసినా గొర్రె తోక బెత్తెడు అన్నట్లు ఆయన ఆర్థికంగా కడు బీద స్థితిలో ఉన్నారు.బార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు. గత పది సంవత్సరాలుగా కొత్తగూడెం పట్టణంలో వ్యాపారం చేసినా రూమ్ కిరాయిలు, కరెంట్ బిల్లులు ఆర్థికంగా భరించలేని స్థితి లో లేక పాల్వంచ గాంధీ నగర్ లో సొంత గృహంలో చెప్పుల షాప్ నడుపుతున్నారు.ప్రభుత్వం స్పందించి యస్సీ అభివృద్ధి శాఖ,లెదర్ ఇండస్ట్రీ అభివృద్ధి సంస్థ ద్వారా పాద రక్షల తయారీ కి సంబందించిన పరికరాలు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.తద్వారా లెదర్ గూడ్స్,పాద రక్షలు తయారీ లో తనతో పాటు మరి కొందరికి జీవనోపాధి కల్పిస్తానని అంటున్నారు. పాద రక్షల పై పేటెంట్ చర్మ కారులదేనని,దానిని

కార్పొరేట్ చెప్పుల కంపెనీల కైవసం చేసుకోవడం వలన చర్మకారుల బతుకులు రోడ్డున పడ్డాయని,చర్మకార వృత్తి ని నమ్ముకున్నవారికి తిండి కరువైందని ఆవేదన వ్యక్తంచేశారు.చర్మకార వృత్తి పై ఆధార పడిన కుటుంబాలకు జవ సత్వాలు అందించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.పైన తెల్పిన పాద రక్షలు కావలసిన వారు సెల్ నెంబర్ 8897788186,ఆన్ లైన్ లో యాక్టివ్ ప్లస్ ఎం సి ఆర్ అని యూ ట్యూబ్,ఇన్ స్టా గ్రామ్ లలో సంప్రదించగలరు

# విహార యాత్రలో ఆడిపాడిన సాయి ఎక్స్‌లెంట్ విద్యార్థులు







**జూలూరుపాడు, నవంబర్ 16 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలోని సాయి ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు శనివారం స్థానిక కస్తూరీ భా పాఠశాల సమీపంలో గల మామిడి తోటలోకి విహారయాత్రకు వెళ్ళారు.సరదాగా ఆటపాటలతో గడిపి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వనభోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలసి ఆరగించారు.అనంతరం ఆటపాటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల చైర్మన్ హుస్సేన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ హుస్సేన్,సిద్దార్థ పాఠశాల మాజీ నిర్వహకులు, పాత్రికేయులు పూర్ణ చందర్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కరస్పాండెంట్ కె.పి,సిబ్బంది పాల్గొన్నారు.

# మహేష్ హంతకులను కఠినంగా శిక్షించాలి



**గార్ల, నవభూమి, నవంబర్ 16:** గార్ల మండలం సీతంపేట గ్రామంలో గుమ్మడి మహేష్ ను కిరాతకంగా హత్య చేసిన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పోలీసులను ఆదేశించారు. గత నెల 20వ తేదీన గుమ్మడి మహేష్ సీతంపేట గ్రామంలోని తన ఇంట్లో హత్యకు గురైన విషయం పాఠకులకు విదితమే. మహేష్ కుటుంబ సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంతకులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండ చట్టపరంగా అదుపు లోకి తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందే ఆర్థిక సహాయాన్ని తాత్సారం చేయకుండా తక్షణమే అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గార్ల -బయ్యారం సిఐ రవి కుమార్, గార్ల ఎస్సై జీనత్ కుమార్, సీతంపేట మాజీ ఎంపిటిసి గుండె బోయిన నాగమణి, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు విమల్ కుమార్ జైన్, గ్రామ పెద్దలు రామకృష్ణ, వీర్య, దేవా, దుర్గా రావు, తదితరులు పాల్గొన్నారు.

# చర్ల ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరం

- చలికాలంలో వేడి చేసి కాసిన నీళ్లు ప్రతి ఒక్కరు రెండు పూటలా తాగాలి
- జ్వరం టెస్ట్ ఆసుపత్రిలోనే చేయించుకోవాలి
- డాక్టర్ దివ్య నాయన సూచన





**చర్ల నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్లమండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న యర్రంపాడు, చెన్నంపాడుగ్రామాల్లో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ను నిర్వహించారు. జ్వరం బాధితులు ఆరుగురుకి రక్త పరీక్ష చేసి, మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది.78 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగినది. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చెయ్యడం జరిగినది. అలాగే ప్రతి నెల గర్భిణీ స్త్రీల పరీక్షలు చేయించుట కొరకు ఆసుపత్రికి రావాలని, సురక్షిత కాన్పు కొరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రము సత్యనారాయణపురం కి రావాలి అని చెప్పడం జరిగినది. గర్భిణీ స్త్రీలను స్కానింగ్ కొరకు ఏరియా హాస్పిటల్ భద్రాచలం కి తీసుకొనివేళ్ళమని ఆశా కార్యకర్తకు చెప్పడం జరిగింది. ఎన్ సి డి పరీక్షలు చేసి ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేశారు. డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. జ్వరాలు వచ్చిన వెంటనే అశ్రద్ధ చెయ్యకుండా ఆసుపత్రికి కి రావలెనని చెప్పడం జరిగింది. ఈ రోజు చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వెయ్యడం జరిగినది. వ్యాధినిరోధక టీకాలు 0.5 సంవత్సర పిల్లలు తప్పకుండా వేయించుకోవాలి. దోమల వలన వచ్చే వ్యాధుల గురించి చెప్పడం జరిగినదికాచి చల్లార్చిన నీళ్లుత్రాగాలినీటి నిల్వలు లేకుండా చూడాలని, ఆశా యాంటి లార్వలు తెమీఫోస్ ద్రావణం చల్లాలని, అందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలి. జ్వరం వచ్చిన వెంటనే ఆశా ఆర్ డి టి రక్త పూతలు తీసి, వారిని ఆసుపత్రి కి పంపించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ బాబురావు, యమ్ హెల్ హెచ్ పి పార్వతి, సంధ్య, హెల్త్ అసిస్టెంట్స్ రాజేశ్వరి, సుబ్బారావు, వరప్రసాద్, వేణు, ఆశా కార్యకర్త సోమమ్మదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పెన్నులు నోటు పుస్తకాల వితరణ

- ప్రభుత్వం స్పందించాలి రాజయ్య నగర్ గ్రామంలో పాఠశాలను నిర్మించాలి





**చర్ల నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజయ్యనగర్ క్రాంతిపురం గ్రామాల పిల్లలు బడికి వెళ్లాలంటే ఎక్కడో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీ గ్రామానికి దట్టమైన ఆడివిలోనుండి ప్రయాణించడం జరుగుతుందని ఆ క్రమంలో విద్యార్థులు అనేక రకాల పెను ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ ప్రమాదాలను తక్షణమే నివారించేందుకు ఆ గ్రామ పెద్ద రేగ ఆంధ్రయ్య తన ఇంటినే బడిగా మార్చి సుమారు 40 మంది విద్యార్థులకు విద్యను బోధించడం అభినందనీయమని ఎం ఎల్ ఎన్ రెడ్డి భావన దంపతులు అన్నారు. శుక్రవారం వారి ముద్దుల కుమార్తె సహస్ర పేరు మీద 40 మంది పేద విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్, పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పెన్సిల్స్ కాంబాక్స్ లు, ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకి పేదరికంతో పనిలేదని చదువు ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. 40 మంది అరహత కలిగిన విద్యార్థులు ఉన్న ఈ ప్రాంతంలో అధికారులు దృష్టి సారించి తక్షణమే అర్హులైన ఈ విద్యార్థులకు పాఠశాలను నిర్మించి ఈ యొక్క విద్యార్థులభవిష్యత్తును తీర్చిదిద్దాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సహృదయం కలిగినటువంటి సేవా సంస్థలు,ట్రస్ట్ లు, పెద్దలు ఈ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని దాతలు ముందుకొచ్చి విద్యార్థుల చదువుకి బౌషత్ లో తోడ్పడాలని వారు కోరారు.

# కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో

- ముచ్చర్ల - ఏన్కూరు ప్రధాన రహదారిలో మరమ్మత్తులు పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్



**కామేపల్లి, నవభూమి,నవంబర్ 16 :** సిపిఎం పార్టీ కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ముచ్చర్ల - ఏన్కూర్ ప్రధాన రహదారి పై గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ ముచ్చర్ల నుండి ఏన్కూరు వెళ్లే రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాహనదారులు గుంతల కారణంగా పడి గాయాల పాలవుతున్నారని వాపోయారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలం పాటు ఎక్కడ పిడికెడు మట్టి కూడా పోయలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం కావస్తున్న ప్రజా సమస్యలపై దృష్టి లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధు నిమ్మ వాగు నుండి మద్దులపల్లి వరకు రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయిందని తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు.లేనిపక్షంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులను ముట్టడిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను,గుండా వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు అ డప్ప ఉపేందర్, వరికొల్లు లక్ష్మీనారాయణ, లాల్య తండా శాఖ కార్యదర్శి లావుడియా వీరన్న, సైదులు, ప్రయాణికులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే సన్మానం





**అశ్వారావుపేట నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ బాధ్యులను శనివారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు దమ్మపేట మండలం గండుగులపల్లిలోగల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు తోకల హరీష్, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, ఉపాధ్యక్షులు ఎండి ముజాఫర్ ఖాన్, కార్యదర్శి వలిపాషా, కోశాధికారి శీమకుర్తి రవికిరణ్, సహాయ కార్యదర్శి కేసుపాక నర్సింహారావుతోపాటు, కమిటీ సభ్యులంతా వెళ్లి కలిశారు. దీంతో నూతన కమిటీ బాధ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని, అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు షేక్ మౌలాలి, శీమకుర్తి శ్రీనివాస్, పాశం రామారావు, మడిపల్లి వెంకటేశ్వరరావు, మాసాబత్తుల రాము, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, వలపర్ల శివ, బండి సురేష్ , పల్లెల వెంకటేశ్వరావు, నయిమ్, కంభంపాటి భాస్కర్ తోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నారై సహకారంతో స్టోర్ రూమ్‌కు శంకుస్థాపన

**ఎర్రుపాలెం, మండల నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** పరిధిలోని బనిగండ్లపాడు లోని దుర్గా మల్లేశ్వరి స్వామి ఆలయ ప్రాంగణంలో దాత ఎన్నారై కర్నాటి శంకర్ రెడ్డి సహకారంతో మూడు లక్షల విలువ గల స్టోర్ రూమ్ గదికి ఆలయ అర్చకులు కాశావఝుల.నరసింహమూర్తి ,శివాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దాత శంకర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి కర్నాటి రామిరెడ్డి( విశ్రాంతి ఉపాధ్యాయులు). జ్ఞాపకార్థం స్టోర్ రూమ్ గదిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం. అక్కిరెడ్డి, శివాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్ద మళ్ళ. మోహన్ రావు, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, కర్నాటి వెంకట్రావమ్మ, వేమిరెడ్డి. అనురాధ. అంకమ్మ తల్లి ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు ఎదురు కృష్ణారెడ్డి, వెన్నపూస సుధాకర్ రెడ్డి, జంగా గురునాథరెడ్డి, జవ్వాజి వంశీ, కోన సత్యనారాయణ గుప్తా, శీలం భాస్కర్ రెడ్డి, బండి వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి,బండి సత్యనారాయణ,తల్లపరెడ్డి రామిరెడ్డి,కోనా.సాయి కార్తీక్, వాటర్ ప్లాంట్ శ్రీనివాస్ రెడ్డి, పెద్ద మళ్ళ రాంబాబు,రంగా దాసరి మోక్షం పాల్గొన్నారు



# హింసను ప్రేరేపిస్తున్న బీఆర్ఎస్

■ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఆరోపణ



**ఖమ్మం, నవభూమి నవంబర్ 16:** అధికారం పోయి ఏం చేయాలో చేతకాక టిఆర్ఎస్ హింసా మార్గాన్ని ఎంచుకొని ప్రభుత్వంపై, ప్రభుత్వ అధికారులపై దాడులకు ఉసిగొలుపుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పది ఏండ్లు ప్రతిపక్షంలో ఉన్నా శాంతియుత ధర్నాలు నిరసనలు తప్ప, ఏనాడు అధికారులపై దాడులకు పాల్పడలేదని తెలిపారు. ఇందుకు ఉదాహరణగా ఇటీవల కాలంలో జరిగిన లగచర్ల ఉదాంతమే నిదర్శనంగా కనిపిస్తుందని తెలియజేశారు. ప్రభుత్వంపై ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గాందేయవాది ప్రభుత్వమని అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన చరిత్ర గల పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు పిచ్చి పిచ్చి ఆలోచనలు మానుకొని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ ప్రజా సంక్షేమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వర్ రావు లు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నేడు రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. ప్రతి పక్ష నాయకులు కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గతంలో ధాన్యం అమ్ముకోవాలంటే ఎన్నో పాట్లు పడాల్సి వచ్చేదని కానీ నేడు రాష్ట్రంలో అలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధి విధానాలకు లోబడే సీసిఐ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారుగా 2.5లక్షల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. హింసను రెచ్చగొట్టే విధంగా హరీష్ ఒక దారిలో కేటీఆర్ ఒక దారిలో దూసుకుపోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ విధమైన ధోరణి సమాజానికి అంత మంచిది కాదని ఇప్పటికే ప్రజలు తన్ని తరిమేసారని కేటీఆర్,హరీష్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. కొత్తా సీతారాములు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ధాన్యానికి, బస్తాలు లేక కొన్న ధాన్యాన్ని సరి అయిన టైమ్ లో కాంటాలు వేయలేక, దిగుమతులు లేక రైతులు నానా అవస్థలు పడ్డారని,రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేశారని రైతులు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారని అన్నారు,పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మా పార్టీ అనుకున్న విధంగానే అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న హామీలు అన్ని ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు పోతున్నామని ఇది ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విష ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్,%ూజ% సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ గౌస్, గుదిపూడి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవల ఫలితంగానే సిపిఐకి ప్రజాదరణ

■ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

■ పాల్వంచలో సిపిఐకి తిరుగులేదు

■ ప్రతి సమస్యకు పరిస్కారం చూపే వరకు విశ్రమించను

■ కూనంనేని సమక్షంలో 100 కుటుంబాలు సిపిఐలో చేరిక

**పాల్వంచ నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** ప్రజా క్షేత్రంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీఐ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ పరిధి లోని కరకవాగు(బంజారా కాలనీ)లో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ సందర్భంగా బంజారా కాలనీకి చెందిన వంద కుటుంబాలు బోడ బీమా నాయక్, బట్టు రాందాస్ నాయక్, శ్రీనివాస్, బానోతు దివ్య, బానోత్ స్వామి నేతృత్వంలో కూనంనేని సమక్షంలో చేరాయి. వీరికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన పదకుండు నేలలగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిస్కారంకోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాన్నారు. పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరంకోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ దేశంలో 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామగ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. తాడిత పేడిత ప్రజల పక్షాన భూమి భుక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించిన పేదలకు వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ కి ఉందని, పేద ప్రజల కోసం ప్రజా పోరాటాల్లో ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకణభర్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వై వెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, రెహమాన్, కరీం, జకరయ్య, సత్యనారయణ, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, మాజీ సర్పంచ్ భూక్యా విజయ్, మాజీ ఎంపీటీసీ ఉండ్రాతి రవి, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, కొంగర అప్పారావు, బాణోత్ రంజిత్, సాయిలు శ్రీను, శ్రీనివాసరావు, వెంకన్న, రేగు కృష్ణమూర్తి, రాము, కృష్ణ, ఆదినారాయణ, లాల్ పాషా, గురుమూర్తి, చంద్రశేఖర్, రాందాస్, కసీం, విజయ్ కుమార్, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిపై అల్లాడితో చర్చించిన ఎంఎల్ఏ



**జూలూరుపాడు, నవంబర్ 16 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని లో కాకర్ల గ్రామానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓ బి సి చైర్మన్ అల్లాడి నరసింహారావు స్వగృహానికి వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ శని వారం విచ్చేశారు. కాకర్ల గ్రామ అభివృద్ధి, సమస్యలను అడిగితెలుసుకున్నారు.గ్రామస్తులతో మాట్లాడి అల్లాడి నరసింహారావు తో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లేళ్ల వెంకట రెడ్డి,నాగ సీతారాములు,ఏనుగుల అర్జున్ రావు, మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్,మాజీ ఎం పి టి సి దుద్దు కూరు మధు,ఓ బి సి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు,ముత్తినేని రామయ్య, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# విషాద సంద్రంలో కొత్తపాలెం గ్రామం





**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 16 :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన ఆలయ పురోహితులు సతీష్ శర్మ, కుమారుడు హనీశ్వర్ కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం మృతి చెందారు. కొత్తపాలెం గ్రామానికి చెందిన ఆలయ పూజారి అయ్యప్ప మాలధరించి సతీష్ శర్మ తన భార్య లక్ష్మి హిమబిందు, కుమారుడు హనీశ్వరులతో కలిసి ద్విచక్ర వాహనంపై భద్రాచలం వెళ్లి తిరిగి వస్తూ చంద్రుగొండ వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొనడంతో తండ్రి సతీష్ శర్మ (40)కుమారుడు హనీశ్వర్ (13) అక్కడి కక్కడే మృతి చెందారు. భార్య లక్ష్మి హిమబిందుకు తీవ్ర గాయాలయ్యాయి. కుమార్తె నిత్య లక్ష్మి ఎర్రుపాలెం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నది. స్థానికులు కొత్తపాలెం గ్రామస్తులకు సమాచారం తెలపటంతో గ్రామస్తులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు

# మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలని పలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ పాఠశాలలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యత కొరవడుతుంది. ఎందుకంటే మధ్యాహ్న భోజనానికి సరిపడ నిధులు కేటాయించకపోవడం.

# మహిళలకు ప్రభుత్వం మెరుగైన చట్టాలను తీసుకురావాలి

■ వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం

**ఖమ్మంనగరం,నవభూమి, నవంబర్16:** మహిళలకు ప్రభుత్వం మెరుగైన చట్టాలను తీసుకురావాలని వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం డిమాండ్ చేసింది. ఖమ్మం నగరం ఖానాపురంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. చిప్ప సత్యవతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళా సంఘం అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ రోజు రోజుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలు కొనలేక తినలేక ఇబ్బందుల పాలవుతున్నారు. ఉప్పు పప్పు కూరగాయలు కూడా ఎక్కువ ధరలు పలకటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్య , వైద్యం ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని, మహిళలకు ఎన్ని రక్షణ చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై బారం పడుతుందని అన్నారు. కుటుంబాన్ని మొత్తం మహిళ చూసుకోవాల్సి వస్తుందని, మహిళలకు మెరుగైన చట్టాలను ప్రభుత్వం ముందుకు తీసుకురావాలని కోరారు . చదువుకున్నవారికి ఉద్యోగ అవకాశాలు



కలిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ రైట్స్ జిల్లా కార్యదర్శి మంచు కిరణ్ కుమార్, వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంగం జిల్లా నాయకులు భూక్య మణి, తిప్పర్తి రమ్య, ఇనపనూరి నాగలక్ష్మి, కటకం లక్ష్మి, భవాని, వసంత, లలిత, ముదిగొండ నాగలక్ష్మి, రేణుక, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ట్రంప్ గెలుపు ఫాసిస్టు శక్తుల గెలుపు

■ లగచర్ల తదితర గ్రామాలపై దాడులు ఆపాలి

■ ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేయాలి సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్







**ఖమ్మం నవభూమి బ్యూరో, నవంబర్ 16:** రాష్ట్ర ప్రభుత్వం తాను ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా తాత్సారం చేయడం సరికాదని, వెంటనే యిచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ (ఎం-ఎల్) మాస్లైన్ ( ప్రజాపంథా) డిమాండ్ చేసింది. సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఖమ్మంలో నవంబర్ 14,15,16 తేదీలలో జరిగింది. ఈ సమావేశంలో పలు రాజకీయ అంశాలను పలు సమస్యలను చర్చించింది. భవిష్యత్తు కార్యక్రమాలను తీసుకున్నది. వికారాబాద్ జిల్లా లగచర్ల తదితర గ్రామాలపై పోలీసుల దాడులు ఆపాలి. అక్రమ అరెస్టులు ఆపాలి. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. రైతులు తమ భూముల రక్షణ కోసం చేసిన పోరాటాన్ని సీపీఐ (ఎం-ఎల్) మాస్లైన్ బలపరుస్తున్నది. భూములు కోల్పోతున్న రైతుల అభీష్టం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. బలవంతంగా భూములు తీసుకోవద్దు. ఫార్మ కంపెనీల ప్రయోజనాలకు అనుకుణంగా నిర్ణయం తీసుకోవడం అన్యాయం. సీపీఐ (ఎం-ఎల్) మాస్లైన్ రాష్ట్ర ప్రతినిధి బృందం లగచర్ల సందర్శిస్తుంది. రైతులకు మద్దతు యిస్తుంది. పత్తి రైతుల పంటను తేమతో సంబంధం లేకుండా సీసీఐ అన్ని సెంటర్లు కొనుగోలు చేయాలి. సీసీఐ నత్తనడకను కొనగోలు చేయడం, ఖరీదు దార్లతో కుమ్మక్కయి రైతుల పంటలను నిరాకరిస్తున్నారు. కానీ వ్యాపారస్థుల పంటలను పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నారు. బయట మార్కెటులో ధరలు తగ్గించి కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల పంటను కొనుగోలు చేయాలి. అలానే దాన్యం కొనుగోళ్లు కూడా వెంటనే చేయాలి. అన్ని రకాల దాన్యానికి ప్రభుత్వం బోనస్ యివ్వాలి. సీపీఐ(ఎం-ఎల్) మాస్లైన్, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ( ఎఐపికెఎస్) ప్రతినిధి బృందాలు మార్కెట్లను సందర్శించి అక్కడి సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తారు. ఉచిత గ్యాస్, కరెంట్ వినియోగాదారులకు అందరికి అందితీరాలి. చాలమంది టెక్నికల్ కారణాలతో నిరాకరిస్తున్నారు. దీనిపై స్థానికంగా ప్రచారం చేసి ఆందోళనలు నిర్వహించాలని రాష్ట్రకమిటీ అభిప్రాయపడింది. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం యిచ్చి, బస్సులను 3000 వేలు తగ్గించారు. దీనితో ప్రయాణికులు అరిగోస పడుతున్నారు. స్టాప్లో ఆగక, లోపల జాగలేక ఎన్నో యిబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికులకు సరిపడా బస్సులనపు వేయాలని, స్త్రీలకు ఉచితం యిచ్చి, వారిని అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదు. దీనిపై డిసెంబర్ 4వ తేదీనప డిపోలముందు, హైదరాబాద్లో బస్భవన్ ముందు ధర్నాలు చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. పాలస్తీనాపైస అమెరికా అందతో ఇజ్రాయిల్ చేస్తున్న మరణహోమాన్ని ఆపాలని పార్టీ ఖండించింది. జాతి నిర్మూలన యుద్ధం, ఇది ఏకపక్ష యుద్ధం. దీనిని ఆపాలి. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజకీయ రిపోర్టు యిస్తూ అమెరికాలో ట్రంప్ గెలుపు ఫాసిస్టు శక్తుల గెలుపుగా అభివర్ణించారు. గ్రేట్ అమెరికా పేరుతో, అమెరికా సేవ్ పేరుతో నినాదాలు ఇస్తున్న ట్రంప్ అమెరికా ప్రయోజనాల కోసం ఆర్థిక వర్ధమానప దేశాల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నారు. యిప్పటికే ప్రపంచం ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో వున్నది. అమెరికా సంక్షోంభంలో వున్నదని, దాని నుంచి బయట పడటానికి వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ యుద్ధాలను సృష్టిస్తున్నదని అన్నారు. తను ఆయుధాలను పెద్ద ఎత్తున అమ్ముకుంటున్నదని అన్నారు. పశ్చిమాసియా ఇజ్రాయెలకు అన్ని రకాల అండదదలిచ్చి అమెరికా, నాటో కూటమి దురాక్రమణ శక్తిగా మార్చారని ఆరోపించారు. అంతర్జాతీయ న్యాయస్థానాలు, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను ఇజ్రాయెల్ ఖతారు చేయడం లేదని అన్నారు. ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధానికి వారు కూడా కారణమాని వివరించారు.దేశంలో మోదీ ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొట్టడమే ఒక విధానంగా పెట్టుకుందని, విద్వేష ఉన్మాద విధానలను అనుసరిస్తుందని అన్నారు. మహారాష్ట్ర, హార్యాణ, జార?ండ్ ఉపఎన్నికలలో తన స్థాయిని విడిచి ప్రసంగిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసీ ప్రజల నిర్మూలనకు పూనుకుంటుందని విమర్శించారు. వేలదిమంది సైన్యాన్ని దింపి, కేంద్ర ప్రభుత్వం యుద్ధం చేస్తుందని విమర్శించారు. బూటకపు ఎన్ కౌంటర్లు పెద్ద ఎత్తున చేస్తుందన్నారు.రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయగపోగా, హైడా పేరుతో, ఫార్మకంపెనీ కోసం భూసేకరణ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నరని అన్నారు. రాష్ట్టులోని ప్రజల సమస్యలను దృష్టి మళ్ళించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ క్రీడ సడుపుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్-బీఆర్ఎస్ల మధ్య మటాల యద్ధం ప్రజల కోసం కాదని, వారి అధికార ప్రయోజనాల కోసం చేస్తుందని అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో కె.జి. రామచందర్, కె. రమ, కెచ్చెల రంగయ్య, గోళేనపల్లి వెంకటేశ్వరరావు, చిన్నచంద్రన్న, గుమ్మడి నర్సయ్య, వి. కృష్ణ వి. ప్రభాకర్, సదానందం, కె. సూర్యం, ఎం. కృష్ణ,అరుణ,కృష్ణారెడ్డి, గుర్రం అచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యాసర సరుకులను పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 16 (నవభూమి):** రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ కోడలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన.. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డిలి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్, కుక్కల భాస్కర్, సంధి దేవేందర్ రెడ్డి, చిలుముల యాకయ్య, పున్నమయ్య, రమేష్, బైరు యాకయ్య, గుడెల్లి వెంకటయ్యలి, కోలా సంపత్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి



**యర్రగొండపాలెం నవంబర్ 16 (నవభూమి):** ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు ఎరిక్షన్ బాబు దిశా

# మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బరిలో యాదగిరి కృష్ణారావు

**జన్నారం, నవభూమి :-** మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామ పంచాయతీలో ఆశావహుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. ఇది వరకే కొంత మంది నాయకులు తమని బలపరచాలని ప్రజల్ని అభ్యర్థిస్తూ, ముమ్మరంగా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. అందులో భాగంగానే పొన్కల్ గ్రామ పంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలకు అత్యంత సన్నిహితుడైన, సున్నితమనసు కలిగిన నాయకుడు అనే పేరున్న యాదగిరి కృష్ణారావు కూడా పోటీలో ఉంటున్నట్లు రిజర్వేషన్ కలిసి వస్తే పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై కలిసి మెలసి ఉండే తాను పోటీలో ఉంటే తప్పకుండా విజయమే వరిస్తుందని మండల వాసుల భావన. ప్రజలకు మంచి సమర్థవంతమైన పాలన అధించాలనే లక్ష్యంతోనే తాను పోటీలో ఉంటున్నట్లు, అభివృద్ధి పరంగా జిల్లాలోని పొన్కల్ గ్రామ పంచాయతీనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ప్రతీ ఒక్కరూ తనని ఆదరించాలని కోరారు.

# పేద మున్నూరు కాపులకు తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అండగా ఉంటుంది

- తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్



**పాల్వంచ నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** మున్నూరు కాపులకు తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఎల్లపుడు అండగా ఉంటుందని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. ఇటీవలె మండల పరిధి లోని సోములగూడెం లో మున్నూరు కాపు కులానికి చెందిన పెద్దినేటి అనసూర్య వరి కోత మిషన్ ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంపెల్లి కనకేష్ పటేల్ తన కార్యవర్గంతో శనివారం ఆమె ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన కార్యవర్గం, మున్నూరు కాపు దాతల సహకారం తో సమాకూర్చిన 69 వేల రూపాయలను పెద్దినేటి అనసూర్య కుటుంబ సభ్యులకు అందచేసారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ మాట్లాడుతూ గతంలో మృతిరాలి భర్త పెద్దినేటి లక్ష్మయ్య ప్రమాదం లో కాలుకు తీవ్ర గాయాలు కాగా, తమ సంఘం ఆధ్వర్యంలో సుమారు ఆరు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్ ను ఉచితంగా చేఇంచటం జరిగిందన్నారు. అదే విదంగా సంవత్సరం క్రితం పాల్వంచ మండలం కేపీ జగన్నాథపురం లో నివసిస్తున్న శ్రావణపు పెద్దయ్య అనే వ్యక్తి మరణించగా వారి పేద కుటుంబమని మున్నూరు కాపు కుల దాతల సహాయ, సహకారాలతో శ్రావణపు పెద్దయ్య కుటుంబానికి 46 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వివరించారు. పాల్వంచ పట్టణ మండల ప్రాంతాలలో నివసిస్తున్న మున్నూరు కాపు కులంలో ఉన్నటువంటి పేదలను ఆదుకోవడంలో తమ తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు, బాలినేని సత్తిబాబు, బాలినేని నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వర రావు, మేడిశెట్టి సాంబశివరావు, గోవాడ రవి, గల్లా శోభన్ బాబు, ముళ్ళపాటి శ్రీకాంత్, జమ్ముల శివ, బాలినేని వీరయ్య, పూజల ప్రసాద్, మూలగుండ్ల ప్రేమ్ కుమార్, ఎలికె వెంకట్రావు,తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి








**రాయపర్తి నవంబర్ 16 (నవభూమి):** రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో మండల తాపీ మేస్త్రి సంఘము, భావన నిర్మాణా కార్మిక సంఘము ఆధ్వర్యంలో ఏఐటియు సి మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. మరియు ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, అష్రాఫ్ అలీ, చెడుపాక కుమార్, లేతకుల మహేందర్ రెడ్డి, జాజు నాయక్, బద్దం వేణుగోపాల్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి. భావన నిర్మాణా కార్మిక సంఘము జిల్లా నాయకులు, మరియు మండల అధ్యక్షుడు గబ్బేట కొమురయ్య, ప్రధాన కార్యదర్శి చెడుపాక యాకయ్య, ఉపాధ్యక్షుడు భూముల అంజయ్య , అశోకు మహేష్ ,స్థానిక సంఘము అధ్యక్షులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉండదు: టీపీసీసీనేత



**వరంగల్ నవభూమి ప్రతినిధి-** 'బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అభివృద్ధికి, కాంగ్రెస్ పాలనలో తొమ్మిది నెలల అభివృద్ధిపై మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం.. తప్పు చేయడం వల్లే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు పోతానంటున్నారు' అని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్కుమార్ గౌడ్ అన్నారు. శనివారం హన్మకొండలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఇచ్చిన అనేక హామీలను కేసీఆర్ అమలు చేయలేకపోయారన్నారు. రూ. 8.50 లక్షల కోట్ల అప్పులు చేసి పోయారన్నారు. నీళ్లు, నిధులు, భూముల పేరిట దోపిడీ చేశారని ఆరోపించారు. అందుకే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని చెప్పారు. ఇచ్చిన హామీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. రేవంత్రెడ్డి సీఎం అయ్యాక పేదలకు అభివృద్ధి ఫలాలు అందాలన్న రాహుల్గాంధీ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే మొదటిసారి తెలంగాణలో కులగణన జరుగుతోందని చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వుండదని మహేశ్కుమార్ అన్నారు.




# చెరువుల సంరక్షణ సామాజిక బాధ్యత

- గురునాథం చెరువు, కాయిదమ్మ కుంట సుందరీకరణ
- భవిష్యత్తు తరాలకు ప్రశాంత వాతావరణం అందించాలి
- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, నవంబర్ 16:** భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత, ప్రశాంత వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు, హాఫీజ్ పేట డివిజన్ పరిధిలోని కాయిదమ్మ కుంట సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ నిధుల ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న చెరువుల సుందరీకరణ, పునరుద్ధరణ పనులకు లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇరిగేషన్ అధికారులు, సంస్థ ప్రసన్నతో కలిసి ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గురునాథం చెరువు, కాయిదమ్మ కుంట చెరువులకు మహర్దశ పట్టనుందని తెలిపారు. మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజ హితం కోసం ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నానని



ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. చెరువుల సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుందని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. చెరువు చుట్టుపక్కల కాలనీలవాసులు, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో చెరువులను సంరక్షించుకోవలని పిఎసి చైర్మన్ గాంధీ కోరారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ నార్త్ ట్యాంక్స్ డివిజన్ డీఈ నళిని, చందానగర్ సర్కిల్ ఏఈ సంతోష్ రెడ్డి, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు, నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రూప్-3

- 1,401 పరీక్షా కేంద్రాల ఏర్పాటు..కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- 5.36 లక్షల మంది దరఖాస్తు..రాష్ట్రవ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాలు
- ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులకు అనుమతి

**హైదరాబాద్ సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజులు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లను పూర్తి చేసింది. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుం డా చర్యలు చేపట్టింది. ఆదివారం రెండు విడతల్లో ఉదయం, మధ్యాహ్నం, సోమవారం ఒకే విడత ఉదయం మాత్రమే రాతపరీక్షలు జరుగుతాయి. గ్రూప్-3కి రాష్ట్రవ్యాప్తంగా 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,401 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. గ్రూప్-3లో మొత్తం మూడు పేపర్లున్నాయి. ఆదివారం ఉదయం మొదటి విడతలో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీఎస్ పేపర్, మధ్యాహ్నం రెండో విడతలో హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పేపర్లకు పరీక్షలు జరుగుతాయి. సోమవారం ఉదయం విడతలో ఎకానమీ, డెవలప్మెంట్ పేపర్కు పరీక్షను టీజీపీఎస్సీ నిర్వహిస్తుంది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచించారు. మొదటి విడతలో ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. రెండో విడత మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం ఒకటిన్నర నుంచి అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం 2.30 గంటల వరకే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారికి అనుమతి ఉండబోదు. మొదటి రోజు తెచ్చిన హాల్టికెట్ను మరుసటి రోజు జరిగే పరీక్షకూ తేవాలని అధికారులు సూచించారు. హాల్టికెట్లో ఉన్న నిబంధనలను పాటించాలని కోరారు. తెలంగాణ తొలి గ్రూప్-3 ద్వారా 1,388 పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ 2022, డిసెంబర్ 30న నోటిఫికేషన్ను విడుదల చేసింది

# కిన్నెరసానిలో పుట్టి విహారం ట్రయల్ రన్ విజయవంతం

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా కిన్నెరసాని ప్రాజెక్ట్ శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కిన్నెరసాని ప్రాజెక్ట్ కుడి కాలువలో పుట్టి ద్వారా పర్యాటకులను ఆకర్షించే విధంగా పుట్టిలో ప్రయాణించి కలెక్టర్ ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిలో ప్రయాణించడం ద్వారా పర్యాటకులకు మంచి అనుభూతి కలుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వీక్షిస్తూ పర్యాటకులు ఈ పుట్టి ప్రయాణం చేయడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం మరియు కిన్నెరసాని అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మత్స్యకారులు వీటిని నడిపించడం ద్వారా వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని తెలిపారు. కిన్నెరసాని నీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పుట్టి లో ప్రయాణించిన కలెక్టర్ అధికారులకు పర్యాటకులకు భద్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు చేశారు. అతి త్వరలో లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు.ప్రాజెక్టు పార్కు నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించారు.

# తిప్పనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి
- మృత్యువులోనూ తండ్రి కొడుకుల బంధం వీడలేదు





**చంద్రుగొండ / కొత్తగూడెం నవంబర్ 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి వద్ద శనివారం రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం కొత్తపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పురోహితులుగా విధులు నిర్వహిస్తున్న చిలుమూరి సతీష్ కుమార్ శర్మ (40) అతని భార్య లక్ష్మీ హిమబిందు,

కుమారుడి హనీశ్వర్ (9)తో కొత్తగూడెం నుంచి వివిం బంజర వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా తిప్పనపల్లి శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టడంతో సతీష్ కుమార్ శర్మ అతని కుమారుడు అక్కడికక్కడ చనిపోయారు. తీవ్ర గాయాలైన అయన భార్యను స్థానికులు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న, చేరుకొని ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి విచారణ చేపట్టారు. కుమారుడు హనీశ్వర్ ముఖం గుర్తుపట్టలేనంతగా ప్రమాదంలో చిధ్రమైంది. మాంసం ముద్ద ప్రమాద స్థలంలో పడి ఉన్న దృశ్యం హృదయవిదారకంగా ఉంది. మృత్యువులోనూ తండ్రి కొడుకుల బంధం వీడలేదు

# 27న భగత్ సింగ్ మేనల్లుడు

**కుత్బుల్లాపూర్-నవంబర్ 16:(నవభూమి ప్రతినిధి)** భగత్ సింగ్ మేనల్లుడు ఈ నెల 27న కుత్బుల్లాపూర్ మండలంలో జగద్గిరిగుట్ట,గాజులరామారం లో పర్యటనకు వస్తున్నారని కావున భగత్ సింగ్ అభిమానులు పార్టీలకు అతీతంగా హాజరు కావాలని నేడు అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు.గతంలో భగత్ సింగ్ పేరు వింటేనే యువకుల రక్తం ఊరకలు ఎక్కేదని, కాని నేడుప్రపంచికరణవల్ల నేడు విద్యార్థులకు, యువకులకు భగత్ సింగ్ చరిత్ర దూరం అయిందని కావున భగత్ సింగ్ చరిత్ర నేటి తరానికి , అందరికి తెలియచేసి అసలైన హీరో భగత్ సింగ్ అని చెప్పడానికిఅఖిల భారతయువజన,విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వ,పాటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.